వైభవంగా బొడ్రాళ్ల ప్రతిష్ఠ

సీతారాముల ఆలయంలో పూజలు చేస్తున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పాన్‌గల్, జూన్ 7: పాన్‌గల్ మండలంలోని గోప్లాపూర్‌లో మూడు రోజులనుంచి ధ్వజస్తంభం ప్రతిష్ఠ, బొడ్రాళ్లు, సత్యనారాయణస్వామి విగ్రహ ప్రతిష్ఠలు వైభవంగా జరిగాయి. ఈవేడుకలకు మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వేర్వేరుగా పాల్గొని అభయాంజ నేయ స్వామి, సత్యనారాయణస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రజలు ఐకమత్యంతో జీవించాలని సూచించారు. అదేవిధంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్, ధ్వజస్తంభ, బొడ్రాళ్ల ప్రతిష్ఠ జరగడం శుభసూచకమని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రెండో సత్యనారాయణ ఆలయం గోప్లాపూర్‌లో నిర్మించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో పుల్లారావు, సోమిశెట్టి కిశోర్‌కుమార్, బీఆర్‌ఎస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్‌నాయక్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ ఎంపీటీసీ కృష్ణ, రాజుగౌడ్, చంద్రూనాయక్, వీరసాగర్, మాజీ సర్పంచ్ గంధం లక్ష్మి పాల్గొన్నారు.

రాజీమార్గంతోనే కేసులను పరిష్కరించుకోవాలి

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

వనపర్తి టౌన్, జూన్ 7: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాజీమార్గంతోనే కేసులను పరిష్కరించు కోవచ్చని పారా లీగల్ వలంటీర్లు అన్నారు. శనివారం వనపర్తి మండలంలోని కాశీంనగర్, అప్పాయిపల్లి గ్రామాల్లో జూన్ 14వతేదీన జరుగబోయే జాతీయ లోక్ అదాలత్‌పై న్యాయమూర్తి వి.రజిని ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం సత్వరం జరుగుతుందన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందన్నారు. జూన్ 14న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పారా లీగల్ వలంటీర్లు ప్రతాప్‌రెడ్డి, రవీందర్, కుమ్మ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

BEFORE THE DYPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : MAHABUBNAGAR
Arbitration. No. 98 Of 2024
Between:
Margadarsi Chit Fund Pvt. Ltd., Mahabubnagar Branch ...Disputant
And
K.Mallesh and Others ...Opponents
To
1. K.Mallesh S/o K.Narsappa, age 44 years, Occ: Contractor and Builder R/o H.No.3-14, Garlapad (Vg), Dharur Mandal, Jogulamba Gadwal Dist.
2. Ramudu S/o Chinna Naganna, age 42 years, W/as Police Conistable, R/o H.No.4-94, Thurkonipally (Vg), Jogulamba Gadwal Mandal & Dist.
3. K.Nagaraju S/o K.Keshavulu, age 50 years, W/as Sr.Asst., O/o M.P.D.O. Office, Itikala (Vg) and Mandal, Jogulamba Gadwal District.
4. K.Maddileti S/o K.Pedda Bheemanna, age 45 years, Occ:Civil Contractor R/o H.No.2-32, Yapadinne (Vg) Ieeja Mandal, Jogulamba Gadwal Dist.
5. B.Vasanth S/o B.Chinna Kistanna, age 44 years, Occ: Civil Contractor, R/o H.No.2-22, Erravally Chowrasta, Itikyal Mandal, Jogulamba Gadwal District.
6. Smt. Pedda Jangilamma W/o Narsappa, age 73 years, Occ: Agriculture, R/o H.No.3-14, Garlapad (Vg), Dharur Mandal, Jogulamba Gadwal Dist.
7. Smt.K.Govindamma W/o K.Mallesh, age 35 years, Occ: Land Lord, R/o H.No.3-14, Garlapad (Vg), Dharoor Mandal, Jogulamba Gadwal Dist.
(Opponent No.1 to 7)

WHEREAS The Disputant has filed above Dispute against your and others for Recovery of money. The said Dispute stands posted on **21-06-2025** for your appearance. You are hereby directed to appear before the above Chit Registrar/Arbitrator by **11:00 AM,** on the said date in person or through advocate, otherwise the matter will be decided on the material available on records.
//BY ORDER OF THE DYPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
Date:07-06-2025 **Counsel for Disputant**
K. PRATAP KUMAR, B.Com., LL.B., Advocate, Krishna Nivas, H.No.1-4-130/A/7/B, Kamalanehru Colony, Bayamma Thota, Mahabubnagar.Cell:9848069541

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ దిగువ తెలిపిన వ్యవసాయ భూములను వాటి సంబంధిత పట్టాదారుల నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు:

క్ర. సం.	పట్టాదారు పేరు	సర్వే నెం.	విస్తీర్ణం
1	శ్రీమతి సుగుణమ్మ భర్త జీవ రత్నం	487/అ1	5-17
2	శ్రీ ఎస్.కిరణ్ తండ్రి జీవ రత్నం	488/అ1	4-27
		మొత్తం	10-04

పైన తెలిపిన భూములు ఉప్పల్ గ్రామం, ఐజా మండలం, జోగులాంబ గద్వాల జిల్లా వద్ద కలవు. నా క్లయింట్ సంబంధిత పట్టాదారులకు టోకెన్ అడ్వాన్స్ చెల్లించారు మరియు అతని పేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్ పొందుటకు ఉద్దేశిస్తున్నారు. ఎవరికైనా పై సదరు ఆస్తులపై ఏదేని క్లెయిమ్, హక్కు, టైటిల్, ప్రయోజనం లేదా స్వాధీనతా కలిగి ఉన్నచో, ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (7) రోజులలోగా దిగువ సంతకందారుకు సంబంధిత డాక్యుమెంటరీ రుజువుతో వారి అభ్యంతరాలను దాఖలు చేయవలెను, లేనిచో అమ్మకం లావాదేవిని పూర్తి చేస్తారు మరియు ఆతరువాత ఎలాంటి అభ్యంతరాలు పరిగణించబడవు.

సం/- **డి. సంగప్ప,** B.Sc., LL.B, అడ్వకేట్
ఫ్లాట్ నం. 103, శ్రీ వెంకట సాయి నిలయం, ప్లాట్ నం. 149, స్నేహిత హిల్స్, ఫేజ్-I, పీరంచెరు, PBEL సిటీ దగ్గర, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్, గండిపేట మండలం, ఆర్.ఆర్.జిల్లా- 500086, TS.
ఇ-మెయిల్:sangappa5979@gmail.com.
సెల్: 9666135775
తేది: 07-06-2025

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ మహబూబ్‌నగర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేయడానికి రిసెప్షనిస్ట్, హౌస్ కీపింగ్, వార్డు బాయ్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ స్టాఫ్ కావలెను. **Cell: 9133211108**
NT-MBNR

BUILDING CONSTRUCTION
★ Mahabubnagar పాత జిల్లాలో ఇండివిజువల్ ఇల్లు, హాస్పిటల్ బిల్డింగ్, కమర్షియల్ బిల్డింగ్ కట్టుకోవాలనుకునే వారికి మేము పూర్తిగా 100% క్వాలిటీతో మీ కలలను సాకారపరుస్తు అద్భుతంగా నిర్మించి ఇవ్వగలం. **Brick & Bond Home Constructions. Contact Cell Nos : 7013510429, 9160069191.**
NT-MBNR

FLAT FOR SALE
★ Mahabubnagar టౌన్లో కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 2BHK మరియు 3BHK Flats అమ్మకానికి కలవు. Ready to occupy, 90% హౌసింగ్ లోన్ ఫెసిలిటి, False Celling, లిఫ్ట్, జనరేటర్ మరియు 24 గంటలు CC కెమెరా సౌకర్యం కలదు. SS Constructions. **Contact Cell Nos : 7013510429, 9441382770.**
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE
★ **జడ్చర్ల ఐటీ & గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో** హైదరాబాద్ - బెంగళూరు హైవేలో నివాస ప్లాట్లు మార్కెట్ ధర కంటే 20% తక్కువ. 11 లక్షల నుండి ప్రారంభమవుతుంది. కొన్ని ప్లాట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. కాల్ చేయండి: 9515032788.
NT-336382

FINANCE
★**Project Finance... MSME,** CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

WANTED
★**AN Infra DVLP సంస్థలో పని చేయుటకు** మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

మెడికల్ షాపుల్లో కాలం చెల్లిన మందులు

- **గుట్టుగా విక్రయాలు జరుపుతున్నట్లు ఆరోపణలు**
- **రోగులకు అంటగట్టి డబ్బులు వసూలు**
- **అధికారుల తనిఖీల్లో వెల్లడవుతున్న వైనం**

గద్వాల అర్బన్, జూన్ 7 : మెడికల్ షాపుల్లో కాలం చెల్లిన మందులను రోగులకు అంటగడుతున్నట్లు జిల్లాలో పెద్ద మొత్తంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంత కాలంగా జిల్లాలో జిల్లా ఔషధనియం త్రణ అధికారుల తనిఖీలు చేయక పోవడంతో జిల్లాలోని కొన్ని మెడికల్ షాపుల్లో కాలం చెల్లిన మందులను గుట్టుగా విక్రయాలు నిర్వహిస్తున్నారు. కాలం చెల్లిన మందులు తక్కువ ధరకు లభించడంతో వాటిని విక్రయిస్తే పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయని ఉద్దే శంతో మెడికల్ షాపు నిర్వాహకులు ఈ దందాకు పాల్పడుతున్నట్లు తెలిసింది. మెడికల్ షాపు నిర్వాహకులు రోగులకు డిస్కౌంట్ పేరిట కుచ్చు టోపి పెట్టి విక్రయాలు చేస్తున్నారు. ఇటీవల ఓ రోగికి జిల్లాలోని ఓ మెడికల్ షాపులో తాను తీసుకున్న ప్రతిసారి కాలం చెల్లిన మందులు ఇవ్వడంతో రోగికి అనుమానం వచ్చింది. ఈ విషయాన్ని డ్రగ్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు ఈ వ్యవహారంపై ఆరా తీశారు. ఈక్ర మంలోనే ఇరవై రోజుల కిందట జిల్లా కేంద్రంలోని ఓ

మెడికల్ షాపు లో గడువు ముగిసిన మందులను జిల్లా ఔషధనియం త్రణ అధికారి గుర్తించి ఆరా తీయడం మొ దలుపెట్టారు. కాలం చెల్లిన మందులను విక్రయ రిజిస్టర్‌లో ఉండడాన్ని గ మనించిన అధికారులు ఈవ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టేందుకు రంగం సిద్ధం చేశారు. అయితే ఈ ఒక్క మెడికల్ షాపులోనే కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నారా..లేక అన్ని షాపుల్లో కూడా విక్రయిస్తున్నారా..అన్న అనుమానం తో డ్రగ్ అధికారులు రహస్యంగా కొన్ని మెడికల్ షాపుల్లో ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

గడువు ముగిసిన మందులు విక్రయిస్తే చర్యలు

రోగులకు గడువు ముగిసిన మందులను విక్రయిస్తే క ఠిన చర్యలు తీసుకుంటాం. ఈ విషయాన్ని సంబంధించి అనుమానం ఉన్న కొన్ని మెడికల్ షాపులను తనిఖీ చేస్తున్నాం. ఈక్రమంలోనే ఇరవై రోజుల కిందట కాలం చెల్లిన మందులను ఓ మెడికల్ నిర్వాహకుడు రోగికి విక్రయించిన విక్రయ రిజిస్టర్‌లో నమోదు చేశాడు. విక్రయ రిజిస్టర్ అధారంగా ఈ విషయాన్ని ధ్రువీకరించినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో ఆరా తీసి చర్యలు తీసుకుంటాం. అలాగే ఇంకా కొన్ని మెడికల్ షాపులను కూడా తని ఖీలు చేసేందుకు రంగం సిద్ధం చేశాం.

–వినయ్ కుమార్, జిల్లా ఔషధనియంత్రణ అధికారి

ఘనంగా ఈదుల్ -జుహా

- **ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు**

గద్వాలటౌన్/వనపర్తి టౌన్/మల్దకల్/అలంపూర్/గోపాల్‌పేట/వీపనగండ్ల/గట్టు, జూన్ 7 : త్యాగానికి ప్రతీకైన ఈదుల్-జు హా(బక్రీద్)ను జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. జోగు ళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్రకాలనీ సమీపాన ఉన్న పెద్ద ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే వనపర్తి జిల్లా కేంద్రంలోని గోపాల్‌పేట రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు, చిన్నారులు ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పెద్ద ఈద్గావద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వనపర్తి జిల్లా కేంద్రంలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు..

బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల జిల్లా కేంద్రంలో పెద్ద ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీఆర్‌ఎస్ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హన్మంతునాయుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సరిత ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని గోపాల్‌పేట రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద వనపర్తి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీనివాసపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఈద్గా వద్ద ఎమ్మెల్యే మేఘారెడ్డి ముస్లింలను అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

గద్వాలలో శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు బాసుహన్మంతునాయుడు

మల్దకల్‌లో బండెసాబ్ దర్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

వనపర్తిలో ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

గద్వాలలో ప్రార్థన చేయడానికి వెళ్తున్న ముస్లింలు

లారీ అపహరణ

- **గంటల వ్యవధిలో చేధించిన పోలీసులు**

గద్వాల అర్బన్, జూన్ 7 : పార్కింగ్ చేసిన ఓ లారీని గుర్తు తెలియని దుండగులు అపహరించిన ఘటన శనివారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. గద్వాల టౌన్ ఎస్సై కల్యాణ్ కుమార్ కథనం మేరకు.. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో సాధిక్ అనే వ్యక్తి తన లారీ పార్కింగ్ చేసి వ్యక్తిగత పనులు నిమిత్తం బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి పార్కింగ్‌లో ఉన్న లారీ అపహరించుపోయారు. తిరిగి మార్కెట్ యార్డ్‌కు వచ్చిన సాధిక్ తన లారీ కనబడక పోవడంతో పక్కనే గద్వాల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు లారీ ఎత్తుకెళ్లిన ఘటనపై సాంకేతిక విభాగ సిబ్బందితో ఆరా తీశారు. లారీ వనపర్తి, పెబ్బేర్, బిజినేపల్లి, నాగర్‌కర్నూల్, బాలానగర్ మీదుగా లారీ వెళ్తున్నట్లు గుర్తించారు. దాదాపు 8గంటల వ్యవధిలోనే బాలనగర్-రాయికల్ టోల్ ప్లాజా వద్ద లారీని గుర్తించి పట్టుకున్నారు. అనంతరం లారీని, దొంగలించిన వ్యక్తిని గద్వాల పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. లారీ విలువ రూ.10 లక్షల ఉంటుందని బాధితుడు తెలిపారు. చేధనలో సాంకేతిక విభాగం సిబ్బంది చంద్రయ్య, కిరణ్, రాజు యాదవ్ కృషి చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న లారీని బాధితుడు సాధిక్‌కు అందజేయనున్నట్లు తెలిపారు.

ఎడిటర్‌పై అక్రమ కేసు ఎత్తివేయాలి

గద్వాల అర్బన,జూన్ 7 : ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రాజోళి మండలం పెద్ద ధన్వాడలో రైతులు, ప్రజలు చేసిన నిరసనను పట్టించుకోకుండా తిరిగి 11మందితో పాటు ఓ పత్రిక ఎడిటర్‌పై అక్రమ కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చైతన్య మహిళా సంఘ నాయకురాలు జ్యోతి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేవలం ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన రిపోర్ట్ అధారంగా ఈ కేసులు పెట్టడం అక్రమం, అన్యాయం అన్నారు. ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న పోరాటాలను వార్తల రూపంలో ప్రచురించడం పై పత్రిక ఎడిటర్‌పై ఫ్యాక్టరీ నిర్వాహకులు కక్షపూరితంగా వ్యవహరించి ఆయనపై అక్రమ కేసులు పెట్టారన్నారు. అలాగే రైతులపై అమానుషంగా వ్యవహరించిన ఫ్యాక్టరీ నిర్వాహకులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి శిక్షించాలని డిమాండ్ చేశారు.

అలాగే అక్రమంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు జయమ్మ, రేవతి, సంపూర్ణ, రాణి, వెంకటమ్మ, కన్నమ్మ తదితరులు ఉన్నారు.

క్రీడలతో ఆరోగ్యం పదిలం

గద్వాలటౌన్, జూన్ 7 : క్రీడలతో ఆరోగ్య పదిలమని డీవైఎస్‌వో జితేందర్ అన్నారు. జిల్లాలో 13 కేంద్రాల్లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి డీవైఎస్‌వో ముఖ్య అతిథిగా హాజరై క్రీడాసామగ్రిని క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 కేంద్రాల్లో 400మంది వివిధ క్రీడల్లో ఉచిత శిక్షణ పొందినట్లు తెలిపారు. క్రీడల వల్ల శరీర దారుఢ్యంతో పాటు మానసికవికాసాభివృద్ధి క్రమశిక్షణ అలవ డుతాయని చెప్పారు. క్రీడలవల్ల చెడు అలవాట్లు దూరమవుతాయని, ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో రాణించడం వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు, సమాజంలో మంచి పేరు, భవిష్యత్తు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు తదిత రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

కొత్తకోట, జూన్7 : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో చేర్పించి పాఠశాల బలోపేతానికి కృషి చేద్దామని తపస్ రాష్ట్ర అధ్య క్షులు హనుమంతరావు అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతి థులుగా హాజరై మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులున్న పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులు, 50మంది విద్యార్థులు ఆపైన ఉన్న ప్రతి పాఠశాలకు ఐదుగురు ఉపాధ్యాయులు తరగతికి ఒకరు ఉండేటట్లు చూడాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణయ్య నోడల్ అధికారి కుర్మయ్య, ప్రభుత్వ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వివేకానంద, తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్, దేవన్న, శివ నారాయణ, లక్ష్మయ్య, రాములు, అరవింద్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు

నమ్మకంతో పంపించండి నాణ్యవంతమైన విద్యను అందిస్తాం

వనపర్తి టౌన్, జూన్ 7 : ఉపాధ్యాయులపై నమ్మకంతో పిల్లలను బడిలో చేర్పిస్తే నాణ్యవంత మైన విద్యను అందిస్తామని జీహెచ్‌ఎం గణేశ్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పలు కాలనీలో, మండలం చిట్యాల గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కుటుంబాలను కలిసి 6వ తరగతిలో చేర్పించాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిరాజాచారి, సిద్ధు రవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

వడ్డేపల్లి, జూన్ 7 : బడీడు పిల్లలను బడికి పంపాలని, ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరుతూ శనివారం హెచ్‌ఎం ఈశ్వరయ్య గ్రామస్తులతో కలిసి వెంకట్రామనగర్‌లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఉచితంగా యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రూపారాణి, గ్రామస్తులు తిప్పన్న, బోయ ఆంజనేయులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమాన్ని చేపడుతున్న జీహెచ్‌ఎం, ఉపాధ్యాయులు

వడ్డేపల్లి : కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

వనపర్తి టౌన్, జూన్ 7: పుణ్యక్షేత్రాలు, విహారయాత్రల కోసం వనపర్తి ఆర్టీసీ ప్రత్యేక టూర్ ప్యాకేజీలకు ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లక్జరీ బస్సులను అందిస్తోందని డిపో మేనేజర్ శనివారం ప్రకటనలో తెలిపారు. గోవా, షిర్డీ, తుల్జాపూర్, గానుగాపూర్, వైజాగ్, భద్రాచలం, వరంగల్, యాదగిరిగుట్ట తదితర పుణ్యక్షేత్రాలు, విహార యాత్రలకు ఒకటి, రెండు, మూడు రోజుల టూర్ ప్యాకేజీలుగా ఉంటాయని చెప్పారు. ఈ యాత్రలు ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమై రెగ్యులర్‌గా కనీస ప్రయాణికులు ఉంటే బస్సులు నడుపుతామని చెప్పారు. ఆసక్తి ఉన్న ప్రయాణికులు ఈనెల 24వ తేదీ లోగా టికెట్ బుక్ చేసు కోవాలని, భోజనం ఇతర ఖర్చులు ప్రయాణికులు భరించుకోవాలని తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగించు కోవాలని డిపో మేనేజర్ కోరారు. మరిన్ని వివరాలకు 9959226289, 7995701851 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

నేడు పాత్రికేయులతో మాజీ మంత్రి చిట్‌చాట్

వనపర్తి టౌన్, జూన్ 7 : జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణా గార్డెన్‌లో ఆదివారం నిర్వహించే పాత్రికేయుల మాట ముచ్చట కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పాత్రికేయ సంఘం నాయకులు శనివారం ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి కూడా హాజరువుతున్నట్లు చెప్పారు. కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

కొత్త కోట, జూన్ 7 : కొత్తకోట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన గురు రాఘవేంద్ర జ్యూవెల్లర్స్ నారాయణదాస్ విద్యావతి వెంకటాచారి దంపతులు వారి కుమారుడు సుమన అమరేందర్ చారి దంపతులు రూ.2,51,116లు విరాళాన్ని ప్రకటించారు. ఈ విరా ళాన్ని అయ్యప్ప సేవా సమితి సభ్యులు ధూపం నాగరాజు, పొగాకు అనిల్ కుమార్, బలిజ లింగేశ్వర్, విశ్వనాథం గంగాధర్, లక్ష్మీ నారాయణ, సత్యం సాగర్, వారణాసి సతీశ్‌కుమార్, భాస్కర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి వారిని శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

- **రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి**

అమరచింత, జూన్ 7: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ఎకరాకు రూ.7,500 చొప్పున వానకాలం రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని వనపర్తి జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. అమరచింత మండలకేంద్రంలోని వాల్మీకి ఆలయ ఆవరణలో శనివారం నిర్వహిం చిన రైతు సంఘం మండల రెండో మహాసభకు రైతు సంఘం జిల్లా కోశాధికారి వెంకటేశ్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2018 ఏడాదిలో ఆగస్టు 15వ తేదీన రైతులకు పెట్టుబడి సాయంగా మాజీ సీఎం కేసీఆర్ రైతు బంధు పథకం ప్రారంభించారని, అప్పటి నుంచి ఎకరాకు రూ.5వేల చొప్పున ఇవ్వగా, అంతకుమించి ఎకరాకు రూ.7,500 ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.6 వేలకు కుదించినప్పటికీ 2024 ఏడాది వానకాలంలో రైతులకు రైతు భరోసా వర్తింపజేయలేదన్నారు. వేసవికాలంలో రైతు భరోసా వేశామని గొప్పలు చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఇప్పటికి పూర్తిస్థాయిలో రైతు భరోసా అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సారి వానకాలంలో వర్షాలు ముందుస్తుగా కురువడంతో పంటల పెట్టుబ డులకు అప్పులు చేస్తున్న రైతులకు రైతు భరోసా నిధులు కొంత మేరకైన అవసరానికి వస్తాయని తక్షణమే రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ఈ మ హాసభలో చెరుకు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆజయ్ పలువురు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి

పంటలపై అవగాహన

గోవర్ధనగిరిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వీపనగండ్ల, జూన్7: మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంపై కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు, ఉద్యానశాఖ అధికారులు రైతులకు శనివారం అవగాహన కల్పించారు. వానకాలం పంటలకు తీసుకోవాల్సిన యజమాన్య చర్యలు, ప్రభుత్వ సబ్సిడీ వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో సురేశ్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.